www.nagaranijam.com
PRGI/RNI NO: APTEL/2013/54450




# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
NNTV TELANGANA నగర నిజం

| సంపుటి : 13 | సంచిక :341 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 28 శనివారం, ఫిబ్రవరి 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 341 | Rangareddy | Editor : Yela.Purushotham | 28 Saturday , February 2026 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ప్రతి ప్రాణం విలువైనదే






- రోడ్డు భద్రతలో నిర్లక్ష్యం ప్రాణాంతకం
- పరిగిలో అరైవ్అలైవ్' అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా ఎస్పీ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 నగర నిజం :**తెలంగాణ రాష్ట్ర డీజీపీ రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా, శుక్రవారంనాడు పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని శారద గార్డెన్స్‌లో భారీ రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ముఖ్య అతిథిగా హాజరై, కొడంగల్ చౌరస్తా నుండి శారద గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించి,ఇట్టి అవగాహనా కార్యక్రమం లో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిగి సబ్ డివిజన్ పరిధిలోని వివిధ రవాణా సంఘాలకు చెందిన డ్రైవర్లకు ప్రముఖ కంటి ఆసుపత్రి మాక్స్ విజన్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోడులను పంపిణీ చేశారు. డ్రైవర్ల ఆరోగ్య సంరక్షణే రహదారి భద్రతకు మూలమని ఈ సందర్భంగా ఎస్పీ స్పష్టం చేశారు.ఈ సదస్సులో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి పౌరుడు క్షేమంగా తన గమ్యస్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతోనే 'అరైవ్ - అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు అనాథలవుతున్నాయని, ముఖ్యంగా వృత్తిపరమైన డ్రైవర్లు తమ ఆరోగ్యం పట్ల, ముఖ్యంగా కంటి చూపు పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు."నిద్రలేమి, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకపోవడమే మెజారిటీ రోడ్డు ప్రమాదాలకు కారణం. వాహనం నడిపే సమయంలో క్రమశిక్షణ పాటిస్తే మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలము" అని డ్రైవర్లను ఉద్దేశించి తెలిపారు.కంటి చూపులో లోపాలు ఉన్న డ్రైవర్లకు ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటుందని, అందువల్ల క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, సూచించిన కళ్లజోడులను తప్పనిసరిగా వినియోగించాలని ఎస్పీ కోరారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి చేయడంతో పాటు, వాహనాలకు రిఫ్లెక్టర్ స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ భారీ అవగాహన కార్యక్రమంలో ఆటో, కార్, బస్సు, లారీ మరియు హెవీ వెహికల్ డ్రైవర్ యూనియన్ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. డ్రైవర్లతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్,పరిగి ఎమ్మార్వో వెంకటేశ్వరి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,పరిగి ఆర్టీవో వీరేందర్ నాయక్,పరిగి ఆర్టీసీ డిఎం కృష్ణమూర్తి, పరిగి మునిసిపల్ కమిషనార్ వెంకటయ్య, జిల్లా పోలీస్ ప్రసిడెంట్ అశోక్, పరిగి సబ్ డివిజన్ ఎస్.ఐ లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పసిబిడ్డను హత్య చేసిన దురహంకారులను శిక్షించాలి

- పసిబిడ్డ హత్య హంతకులపై హత్య కేసు పెట్టాలి
- బాధిత కుటుంబానికి ప్రభుత్వం భరోసా కల్పించాలి
- పసిపాప కుటుంబ సభ్యులను ప్రభుత్వమే ఆదుకోవాలి
- రాష్ట్రంలో కులదుహంకార హత్యలు జరగకుండా చూడాలి
- బీఎల్ఎం ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ ఉద్యమ రచయిత బోడ చంద్రప్రకాష్



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 27 ( నగరనిజం ) :** చిన్నారి మృతికి కారణమైన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని బీఎల్ఎం ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ ఉద్యమ రచయిత బోడ చంద్రప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శు క్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ జిల్లా, కుమ్మెర గ్రామంలో పసిబిడ్డను అత్యంత క్రూరంగా కాలితో తన్ని హత్య చేసిన అగ్రకుల దురహంకా రులను కఠినంగా శిక్షించాలని అన్నారు. పసిబిడ్డను హత్య చేసిన వారిపై అత్యాచార నిరోధక చట్టంతో పాటు అత్య నేరం కింద కేసు నమోదు చేసి తక్షణమే వారిని రిమైండ్ చేయాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం వల్లే కుమ్మరి మల్లన్న జాతరలో పసిపాప ప్రాణాలు కోల్పోయిందని ఆరోపించారు. గణేష్ అక్క కీర్తి, భార్య మౌనిక కాళ్ళు మొక్కడానికి ప్రయత్నం చేసిన కానీ కనికరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల పసిబిడ్డ అని చూడకుండా మానవ మృగంలా కాలుతో తన్ని క్రూరంగా హత్య చేశారని చెప్పారు. ఈ ఘటన సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా మానవత్వాన్ని మంటగలిపే విధంగా ఉందన్నారు. సంఘటన ఈ నెల 18న జరిగితే పోలీసులు బాధితులే అగ్రకుల పెత్తందారులపై దాడి చేసినట్లుగా బాధితులపై కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. ఈ ఘటన జరిగి ఐదు రోజులు అవుతున్న బాధితులకు న్యాయం చేయడంలో పోలీ సులు, అధికారులు జాప్యం చేయడంపై మండిపడ్డారు. కనుక నిర్లక్ష్యం వ్యవహరించిన ఎస్సై, సీఐలపై కఠిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలిపారు. కులం పేరుతో దూషించే సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో కులదూహంకార హత్యలు జరగకుండా ఉండాలంటే, ప్రభుత్వం రాజీపడకుండా నిందితు లను కఠినంగా శిక్షించాలన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుటుంబానికి ప్రభుత్వం భరోసా కల్పించాలన్నారు. ఆ కుటుంబ సభ్యులను ఆర్థికంగా అన్ని విధాలా ఆదుకోవాలని బోడ చంద్రప్రకాష్ డిమాండ్ చేశారు.

## రాజ్యసభ రేసు

- తెలంగాణలో రెండో సీటుపై కాంగ్రెస్ ఉత్కంఠ
- రాజ్యసభ ఎన్నికలపై కాంగ్రెస్ ప్రత్యేక కసరత్తు
- సామాజిక సమీకరణాల కన్నా 'ఫైర్‌పవర్' ఉన్న నేతలకే ప్రాధాన్యం
- పలు రాష్ట్రాల్లో సీట్ల కోసం తీవ్రంగా లాబీయింగ్ చేస్తున్న ఆశావహులు
- అభ్యర్థుల ఎంపికపై అధిష్ఠానందే తుది నిర్ణయం



**హైదరాబాద్, నగరనిజం:**పది రాష్ట్రాల్లోని 37 రాజ్యసభ స్థానాలకు మార్చి 16న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ఈ ఎన్నికల్లో బీజేపీ అధిక స్థానాలు గెలుచుకోవడం ఖాయంగా కనిపిస్తుండగా, కాంగ్రెస్ పార్టీకి కేవలం ఐదు సీట్లు దక్కే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో, పరిమిత సంఖ్యలో ఉన్న స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ తీవ్రంగా కసరత్తు చేస్తోంది. ఈసారి సామాజిక సమీకరణాల కంటే, ప్రభుత్వానికి గట్టిగా గళం వినిపించే 'ఫైర్‌పవర్'

మిగతాది 3లో



# ఒత్తిడిని జయిస్తే..విజయం తథ్యం

- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పదవ తరగతి విద్యార్థులకు సొంత నిధులతో పరీక్ష సామాగ్రి పంపిణీ..



**నగర నిజం ఫిబ్రవరి 27** సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గం గుమ్మడిదల పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రణాళికాబద్ధంగా చదివితే అద్భుత ఫలితాలు సాధించవచ్చని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి జి.ఎస్.ఎన్ ఫంక్షన్ హాల్ లో గుమ్మడిదల. జిన్నారం, బొల్లారం పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తన సొంత నిధులతో ఏర్పాటుచేసిన వ్యక్తిత్వ వికాస తరగతులను శుక్రవారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని అన్నారు. ఈ సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు ప్రతి సంవత్సరం ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. చదువుతోపాటు క్రమశిక్షణ కూడా అత్యంత ముఖ్యమని.. జీవితంలో ఎదగడానికి ఇవి ఎంతగానో తోడ్పడుతాయని తెలిపారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో శారద, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ఏజాజ్ అహ్మద్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన బిజేపి నాయకులు

- కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి



**మహేశ్వరం ఫిబ్రవరి 27, (నగరనిజం) :** బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం మండలం అమీర్ పేట్ గ్రామ బిజెపి నాయకులు బిఆర్ఎస్ లో భారీగా చేరారు. అమీర్ పేట్ మాజీ ఉపసర్పంచ్ పోతుల నర్సింగ్ పటేల్ మాజీ ఎంపిటీసీ రాయప్ప ఆధ్వర్యంలో బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కాంటెస్టెంట్ సర్పంచ్ కరన్ కోట్ నందీశ్వర్, వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు కరన్ కోట్ మల్లికార్జున్ బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. సందర్భంగా వారికి ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి బిఆర్ఎస్ కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు దగ్గర పడుతున్న ఏ ఒక్క అభివృద్ధి పని మొదలు పెట్టకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం అంధకారంగా మారిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో దేవరంపల్లి వెంకటేశ్వర రెడ్డి, హన్మగల చంద్రయ్య, మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఏఐతో నైపుణ్యాభివృద్ధి, కొత్త అవకాశాలకు బాటలు

- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో సైయంట్ సీనియర్ ఉపాధ్యక్షుడు రాజేంద్ర కుమార్ పాత్రో



**నగర నిజం ఫిబ్రవరి 27** సంగారెడ్డి జిల్లా కృత్రిమ మేధస్సు (ఏఐ) తరచుగా ఉద్యోగాలను పునర్నిర్మించే విఘాతకరమైన శక్తిగా పరిగణిస్తున్నప్పటికీ, ఇది ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధికి కొత్త అవకాశాలను కూడా తెరుస్తుందని హైదరాబాదులో సైయంట్ సీనియర్ ఉపాధ్యక్షుడు, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ గ్లోబల్ డెలివరీ హెడ్ రాజేంద్ర కుమార్ పాత్రో అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం 'ఏరోస్పేస్ పరిశ్రమ పురోగతి, ధోరణి, ఉద్భవిస్తున్న అవకాశాలు' అనే అంశంపై శుక్రవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. తన ప్రసంగంలో, వర్ధమాన ఏరోస్పేస్ ఇంజనీర్లు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను, ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్ ను స్వీకరించాలని పాత్రో ప్రోత్సహించారు. సరైన సాధనాలు, పరిణతితో కూడిన విద్యార్థులు ఉత్పత్తి రూపకల్పన, ఇంజనీరింగ్ వర్క్ ఫ్లోలను గణనీయంగా మెరుగుపరచడానికి ఏఐని ఉపయోగించుకోగలరని చెప్పారు. ఏఐ ప్రాథమికంగా సీఏడీ (జాూణ) నమూనాల సృష్టిని మార్చగలదా అనే ప్రశ్నను కూడా లేవనెత్తుతున్నాయన్నారు. వాణిజ్య విమానాల పరిణామం, ప్రస్తుత వాతావరణం, భవిష్యత్తు పోకడలు, కీలక సవాళ్లు వంటి అంశాలపై పాత్రో మాట్లాడుతూ ప్రపంచ ఏరోస్పేస్ పరిశ్రమపై లోతైన అవగాహనను కల్పించారు. విమాన ఇంజిన్లు, నిర్మాణాలు, వ్యవస్థలు, ఇంటీరియర్స్, ఏవియానిక్స్, నిర్వహణ, మరమ్మతు, ఓవర్ హాల్ (ఎంఆర్వో) వంటి ప్రధాన రంగాల గురించి ఆయన చర్చించారు. భారతదేశంలో పెరుగుతున్న విమానయాన రంగాన్ని ప్రస్తావిస్తూ, 2030 నాటికి మనదేశంలోని విమానాల సంఖ్య రెట్టింపు కావచ్చని ఆయన జోస్యం చెప్పారు. దేశవ్యాప్తంగా విస్తరించిన ఎంఆర్వో సామర్థ్యాలకు బలమైన డిమాండ్ ఏర్పడుతుందని పాత్రో అంచనా వేశారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, కోర్ ఇంజనీరింగ్ పరిజ్ఞానాన్ని ప్రోగ్రామింగ్, ఆటోమేషన్ నైపుణ్యాలు, ఏఐ సాధనాల పరిచయంతో కలపడం యొక్క ప్రాముఖ్యతను సైయంట్ ఉపాధ్యక్షుడు నొక్కి చెప్పారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించాలని విద్యా సంస్థలకు ఆయన సూచించారు. చదువుకుంటున్న సమయంలోనే విద్యార్థులు అర్థవంతమైన పారిశ్రామిక శిక్షణను కూడా పొందాలని ప్రోత్సహించారు. తొలుత, గీతం కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి అతిథిని స్వాగతించి, సత్కరించారు. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ. అక్తర్ ఖాన్ స్వాగతోపన్యాసం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయి కిషోర్ జుజ్జువరపు కార్యక్రమ సమన్వయంతో పాటు వందన సమర్పణ కూడా చేశారు. ఈ ఆతిథ్య ఉపన్యాసం విలువైన పరిశ్రమ అంతర్దృష్టులను అందించడమే గాక, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏరోస్పేస్ రంగంలో ఉద్భవిస్తున్న అవకాశాల కోసం సిద్ధం కావడానికి విద్యార్థులను ప్రేరేపించింది.

## మార్చి 13న పటాన్చెరులో.. ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో భారీ ఇఫ్తార్ విందు..


- 27 సంవత్సరాలుగా ప్రతి ఏటా ఇఫ్తార్ విందు



**నగర నిజం ఫిబ్రవరి 27** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని వచ్చే నెల మార్చి 13వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఇఫ్తార్ విందు ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మతపెద్దల సూచనలకు అనుగుణంగా మార్చి 13వ తేదీన ఇఫ్తార్ విందు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులందరూ భారీ సంఖ్యలో విందుకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. గత 27వ సంవత్సరాలుగా రంజాన్ పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముస్లింలకు తగు ప్రాధాన్యత అందించడంతోపాటు.. సొంత నిధులతో మసీదులు, ఆశిర్ఖానాలు నిర్మించి వారి ఆర్థిక అభ్యున్నతికి పాటుపాడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ హాస్పిటల్‌ను 100 పడకల ఆసుపత్రిగా మార్చండి

- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రాజ నరసింహ ను కలిసిన ఎమ్మెల్యే
- వంద పడకల ఆసుపత్రి కోసం మంత్రికి వినతిపత్రం అందజేత



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 27 (నగరనిజం ప్రతినిధి):** శంషాబాద్‌లో వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని మంత్రి రాజ నరసింహ కు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. దిన దినానికి అభివృద్ధి చెందుతున్న శంషాబాద్ లో ప్రజల అవసరాల దృష్ట్యా ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిని వంద పడకలగా ఆసుపత్రిగా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రాజనర్సింహతో కాసేపు ముచ్చటించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... శంషాబాద్ ప్రాంతంలోని నిరుపేద, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవల కోసం పడుతున్న బాధలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతమున్న సివిల్ ఆసుపత్రిలో ఆశించిన స్థాయిలో ప్రజలకు వైద్య సేవలు దక్కడం లేదని ఆయన మంత్రికి వివరించారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రికి స్థాయికి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. శంషాబాద్ ప్రాంతం లో దిన దినానికీ జనాభా సంఖ్య విపరీతంగా పెరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న సివిల్ ఆసుపత్రికి వంద పడకల స్థాయికి పెంచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంత్రి దామోదర రాజనర్సింహ కు వివరించారు. ఈ మేరకు మంత్రికి వినతి పత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి రాజనర్సింహ..... పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పెదాపురం ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన కేంద్ర అధికారులు

**కార్యక్రంలో పాల్గొన్న ఆర్‌జేడీ సోమిరెడ్డి,డీఈవో బిక్షపతి, ఎంఈవో మల్లికార్జున రావు, సీఈవో శ్రీనివాస రావు, ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి**





**నాంపల్లి, ఫిబ్రవరి 27 (నగర నిజం):** పీఎం శ్రీ పాఠశాలల తనిఖీలో భాగంగా నాంపల్లి మండలంలోని పెద్దాపురం ఆదర్శ పాఠశాలను కేంద్ర సాంస్కృతిక శాఖ కమిషనర్ కమలేష్ కుమార్ మిశ్రా బృందం తనిఖీ నిర్వహించారు. అధికారులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. తనిఖీ లో భాగంగా కంప్యూటర్ ల్యాబ్, ఐఎఫ్ పీ ప్యానెల్ బోర్డ్ విధానం అటల్ ల్యాబ్ , కెమిస్ట్రీ , జూయాలజీ, ల్యాబ్‌లను,హౌస్ సిస్టమ్, స్కాట్స్ అండ్ గైడ్స్, స్పోర్ట్స్ రూమ్,ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, కెరీర్ గైడెన్స్ సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం వంటి మొదలగు కార్యక్రమాల నిర్వహణను తనిఖీ చేశారు. దీనిలో భాగంగా ప్రతి తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులను ప్రతి సబ్జెక్ట్‌కు సంబంధించి ప్రశ్నలు వేసి విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టారు. మధ్యాహ్నం భోజనం పథకం గురించి విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు కంప్యూటర్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ,కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అభివృద్ధి కార్యక్రమా లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పాఠశాలలో ఉపయోగించే అన్ని రిజిస్టర్ల గురించి ప్రిన్సిపల్‌ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు, పాఠశాల ఉపాధ్యాయులు పనితీరు పై కేంద్ర అధికారుల బృందం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జేడీ సోమిరెడ్డి, డీఈవో బిక్షపతి, సీఈవో శ్రీనివాస రావు, ఎమ్మార్వో దేవ్ సింగ్, జీసీడీవో అరుంధతి,ఎంఈవో మల్లికార్జున రావు, ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిటిజన్ సమస్యలపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసిన ద్వారకాపురం సేవాసమితి సభ్యులు



**ఎల్బీనగర్, ఫిబ్రవరి 27 (నగర నిజం):** చైతన్యపురి డివిజన్ పరిధిలోని ద్వారకా పురం సీనియర్ సిటిజన్స్ సేవాసమితి సభ్యులు ఈ రోజు ఎల్.బి.నగర్ శాసనస భ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రాంతంలో ఎదురవుతున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యేకంగా సీనియర్ సిటిజన్ భవనం రోడ్డు పక్కనే ఉండటం వల్ల ప్రతిరోజూ వాహనాల పొగ కాలుష్యం, శబ్ద కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సభ్యులు వివరించారు. అదేవిధంగా కాలనీల్లో భద్రత దృష్ట్యా నూతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని సీనియర్ సిటిజన్లకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో సీనియర్ సిటిజన్ కార్యాలయాన్ని స్వయంగా సందర్శించి సమస్యలకు తగిన పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమం, భద్రత మరియు ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు వివిధ సేవలు, పథకాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. 60 సంవత్సరాలు పైబడిన వారికి ఆరోగ్య పరీక్షలు, పెన్షన్లు, రైల్వే మరియు బస్సు రాయితీలు, అలాగే 65 సంవత్సరాలు పైబడిన వారికి ప్రత్యేక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ భారస పార్టీ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ద్వారకాపురం సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు కె.ఏ. ప్రసాద్, ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి, శ్రావణ్, సుబ్బారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్ లో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్
- మంత్రి దామోదర రాజనర్సింహను

**మర్యాదపూర్వకంగా కలుసుకున్న నరేందర్**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 27 (నగరనిజం ప్రతినిధి):** గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్ మంత్రి దామోదర రాజనర్సింహకు విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన శంషాబాద్ లోని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం నాడు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ సీనియర్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్. ఈ సందర్భంగా మాట్లాడిన నరేందర్.... అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన శంషాబాద్ లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత శంషాబాద్ లో ఉన్న సివిల్ ఆసుపత్రి లో ప్రజల అవసరాలకు సరిపడా వైద్య సేవలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శంషాబాద్ ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చాలనే డిమాండ్ చాలాకాలంగా ఉందని నరేందర్ మంత్రి రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లారు. శంషాబాద్ వద్ద రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు అయ్యాక దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు ప్రపంచ దేశాల నుండి సైతం వేలాది సంఖ్యలో జనం బతుకు తెరువు కోసం ఈ ప్రాంతానికి వలస వస్తున్నారని నరేందర్ మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. శంషాబాద్ ప్రాంతం ఇప్పటికే గ్రేటర్ హైదరాబాద్ లో విలీనమైన నేపథ్యంలో పెరిగిన జనాబాకు అనుగుణంగా శంషాబాద్ ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చాల్సిన అవసరం ఆయన మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ మేరకు శంషాబాద్ లో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని కోరుతూ మంత్రికి వినతి పత్రం అందజేశారు.దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర రాజనర్సింహ..... పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## ఉప సర్పంచ్ బొల్లి కుమార్ యాదవ్‌ను కేఎల్ఆర్ పరామర్శ



**మహేశ్వరం ఫిబ్రవరి 27, (నగరనిజం) :** మహేశ్వరం మండలం సుబాన్ పూర్ గ్రామ ఉపసర్పంచ్ మండల్ బిసి కోఆర్డినేటర్ బొల్లి కుమార్ యాదవ్ ను కేఎల్ఆర్ శుక్రవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యం పాలయ్యారు చికిత్స పొందిన కుమార్ యాదవ్ ఆరోగ్యంగా ఇంటికి చేరడంతో ఆయన పార్టీ నాయకులతో కలిసి బొల్లి కుమార్ యాదవ్ ఇంటికి చేరి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. కార్యకర్తలకు నాయకులకు నిరంతరం అండగా ఉంటానని ఆయన భరోసా కల్పించారు. నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

# 30 నిమిషాల్లోనే చిన్నారి సేఫ్

- ఇబ్రహీంపట్నం

**పోలీసుల మెరుపు స్పందన**



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 27 ( నగరనిజం ) :** ఫ్యూచర్ సిటీ కమిషనరేటట్ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పిపోయిన ఏడేళ్ల చిన్నారిని పోలీసులు కేవలం 30 నిమిషాల వ్యవధిలోనే సురక్షితంగా గుర్తించి శుక్రవారం తల్లిదండ్రులకు అప్పగించి వారి కళ్లలో ఆనందాన్ని నింపారు. నిజామా బాద్ జిల్లా, చిరికొండ మండలం, రావుట్ల గ్రామానికి చెందిన అంజలి - రాజు దంపతులు తమ ఏడేళ్ల కుమార్తె ఆద్యతో కలిసి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ఒక హాస్టల్‌లో ఉంటున్న బంధువులను చూడటానికి వచ్చారు. ఈ క్రమంలో చిన్నారి ఆద్య ఆడుకుంటూ బయటకు వెళ్లి, దారి తెలియక తప్పిపోయింది. తమ బిడ్డ కనిపించడం లేదని ఆందోళనతో తల్లిదండ్రులు ఆశ్రయించగానే, ఎస్ఐ సుమలత, ఏఎస్ఐ సతీష్ కుమార్ తక్షణమే స్పందించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు సిబ్బంది యొక్క అప్రమత్తతను జోడించి చేపట్టిన ఈ సెర్చ్ ఆపరేషన్ వల్ల, చిన్నారి ఆద్యను అరగంటలోనే సురక్షితంగా గుర్తించడం సాధ్యమైంది. క్షేమంగా ఉన్న తమ బిడ్డను చూసి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. ఆపద సమయంలో ఇంత వేగంగా స్పందించి, తమ బిడ్డను తమకు అప్పగించినందుకు ఫ్యూచర్ సిటీ కమిషనరేట్, ఇబ్రహీంపట్నం పోలీసులకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల రక్షణే మా నిరంతర లక్ష్యం అన్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదుపై తక్షణమే స్పందించి చిన్నారిని కాపాడటం సంతృప్తిని ఇచ్చింది. పోలీసులను పలువురు ప్రశంసించారు.

## రబి సీజన్ వరి సేకరణకు ఏర్పాట్లు చేపట్టాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 నగర నిజం:** రబీ సీజన్ సంబంధించి వరి ధాన్య సేకరణకు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేటులోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో రబీ సీజన్ కు సంబంధించి వరి ధాన్యం సేకరణకై సంబంధిత అధికారులతో కార్యాచరణ ప్రణాళిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రబీ 2025-26 వరి ధాన్య సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. జిల్లాలోని 129 వరి ధాన్యం సేకరణ కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి మౌలిక సదుపాయాల కల్పనకై చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. ప్రతి వరి ధాన్యం సేకరణ కేంద్రాల్లో తూనికల సామాగ్రి, టార్పాలిన్లు, సంచులతో పాటుగా తేమ యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించే విధంగా ఏర్పాటు చేసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం, జిల్లా సహకార అధికారి నాగార్జున, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి, లీడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి, జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతితో మమేకమై జీవించాలి

- రచయిత జయరాజ్



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 27 ( నగరనిజం ) :** ప్రముఖ తెలంగాణ సాహిత్య రచయిత జయరాజ్ తలపెట్టిన ప్రకృతి వైజ్ఞానిక యాత్రలో భాగంగా శుక్రవారం సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రజలు ప్రకృతికి దగ్గరగా ఉండాలని, ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెంచడమేనని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ... ప్రకృతి వైజ్ఞానిక కేంద్రం గురించి వివరించారు. భూమి పుట్టుకతో పాటు మనిషి శరీరంలోని ప్రతి భాగం కూడా ప్రకృతి వైభవమేనని చెప్పారు. మనం ఎక్కడికెళ్లినా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ ప్రతి ఒక్కరూ స్టీల్ బాటిళ్లు, స్టీల్ పరికరాలు వాడాలని సూచించారు. ప్రకృతిని కాపాడుకుంటూ జీవిస్తే మన జీవితం ఆరోగ్యకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం కళాశాల చైర్మన్ డా. జి.నాగయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని గుర్తు చేశారు. మూఢనమ్మకాలను విడిచిపెట్టి సైన్సును నమ్మాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల సెక్రటరీ డాక్టర్.డి ప్రదీప్ కుమార్ వచ్చిన బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శేఖర్ బాబు, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడి నిర్మాణానికి భూమిపూజ



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 27 ( నగరనిజం ) :** యాచారంలో ఎల్లమ్మ గుడి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మస్కు అనిత శరణం శుక్రవారం భూమిపూజ చేశారు. గుడిని కొత్త అంగులతో నిర్మించడం జరుగుతుందన్నారు. గుడి నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీనాథ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మస్కు నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్, బ్రాహ్మణ గురువు హరిబాబు, గుడి పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ రేసు

మొదటి పేజీ తరువాయి



ఉన్న నేతలకే పెద్దపీట వేయాలని పార్టీ అధిష్ఠానం భావిస్తున్నట్టు తెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్‌కు రెండు సీట్లు దక్కే అవకాశం ఉండటంతో ఇక్కడ పోటీ ఆసక్తికరంగా మారింది. ఒక రాజ్యసభ స్థానం గెలవాలంటే 40 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. కాంగ్రెస్‌కు 66 మంది సొంత ఎమ్మెల్యేలతో పాటు, ఒక లెఫ్ట్, ఏడుగురు ఎంఐఎం ఎమ్మెల్యేల మద్దతుతో బలం 74కు చేరింది. దీంతో ఒక సీటు సులభంగా గెలుచుకోనుంది. అయితే, రెండో సీటు కోసం బీఆర్ఎస్‌తో గట్టి పోటీ తప్పకపోవచ్చు. బీఆర్ఎస్‌కు 36 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 8 మంది ఉన్నారు. ఇక్కడి నుంచి సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో ఒక స్థానం కోసం టీఎస్ సింగ్ డియో, మోహన్ మార్కం వంటి దాదాపు 20 మంది నేతలు పోటీ పడుతున్నారు. హరియాణాలో కూడా ఒకే సీటు ఉండటంతో రాజ్ బబ్బర్, పవన్ ఖేరా, సుప్రియా శ్రీనతే వంటి వారు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు సీనియర్ నేత ఆనంద్ శర్మ వైపు మొగ్గు చూపుతుండగా, మాజీ సీఎం వీరభద్ర సింగ్ భార్య ప్రతిభా సింగ్ కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం కాంగ్రెస్ అధిష్ఠానానిదే. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చర్చించి ఈ వారాంతంలోగా అభ్యర్థుల జాబితాను ఖరారు చేసే అవకాశం ఉంది. దీంతో ఎవరికి అవకాశం దక్కుతుందనే దానిపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

## పసిబిడ్డను హత్య చేసిన దురహంకారులను శిక్షించాలి

- ఇబ్రహీంపట్నం జేఏసీ అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్
- మంచాలలో జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం
- మంచాల తహశీల్దార్ కు జేఏసీ ఆధ్వర్యంలో వినతి



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 27 ( నగరనిజం ) :** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో పసిబిడ్డ హత్యకు కారకులైన దురహంకారులను కఠినంగా శిక్షించాలని ఇబ్రహీంపట్నం జేఏసీ చైర్మన్ కంబాలపల్లి భాస్కర్ డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర జాతరలో జరిగిన పసిపాప హత్యకు కారకులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మంచాల మండల కేంద్రంలో దండేటికార్ ఫంక్షన్ హాల్లో ఇబ్రహీంపట్నం జేఏసీ అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అనంతరం మండల తహాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ... రెండు నెలల పసిబిడ్డను పొట్టన పెట్టుకున్న దుర్మార్గులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. ఏ మాత్రం కనికరం లేకుండా క్రూరంగా హత్య చేశాడని చెప్పారు. ఈ ఘటన సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా మానవత్వాన్ని మంటగలిపే విధంగా ఉందన్నారు. చట్టం ముందు అందరూ సమానులే అని చెప్పే పోలిసులు ఈ ఘటనలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పసిబిడ్డ హత్య రాష్ట్రంలో హల్ చల్ సృష్టిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు నోరు మెదపడం లేదో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి పసిబిడ్డను హత్య చేసిన దుర్మార్గులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే హత్యా నేరం కింద 103 సెక్షన్ పెట్టాలని కోరారు. పసిబిడ్డ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేంతవరకు జేఏసి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, రజక సంఘం రాష్ట్ర నాయకులు శ్రీరాములు, పల్నాటి రాములు, బీఎస్పీ రాష్ట్ర నాయకులు, జేఏసి చైర్మన్ బిక్షపతి, పల్నాడు సుధాకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దుర్గాప్రసాద్, బీఎస్పీ ఇబ్రహీంపట్నం అధ్యక్షులు మల్లేష్, రజక సంఘం మండల నాయకులు గాలయ్య, జేఏసీ మంచాల మండల గౌరవ అధ్యక్షుడు కృష్ణ, బాలరాజ్, నాయుడు, బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు జంగయ్య, తదితర ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐహెచ్ఆర్‌సీ జాతీయ కమిటీలో కొత్త నియామకాలు

- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులకు కీలక పదవులు



**కుత్బుల్లాపూర్, 27 ఫిబ్రవరి (నగర నిజం ప్రతినిధి):** డా. కె. రాజనందన్ విజ్ఞాన్ నేషనల్ ప్రెసిడెంట్, ఇంటర్నేషనల్ అంబాసిడర్, అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఐహెచ్ ఆర్‌సీ) జెనీవా, ఐక్యరాజ్యసమితి ఆర్థిక & సామాజిక మండలి ఆధ్వర్యంలో నూతన నియామకాలు ప్రకటించారు. అంతర్జాతీయ మానవ హక్కుల మండలి (ఐహెచ్ఆర్‌సీ) జాతీయ కమిటీలో కొత్త బాధ్యతలు అప్పగిస్తూ నియామకాలు చేశారు. ఈ నియామకాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు విశిష్ట స్థానం పొందడం అభినందనీయం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చీరాల పట్టణానికి చెందిన సి. రాజేశ్వరి ఆయోజక కార్యదర్శిగా (ఆర్గనైజింగ్ సెక్రటరీగా) నియమితులయ్యారు. అదేవిధంగా హైదరాబాద్‌కు చెందిన డా. సమత జాతీయ సంయుక్త కార్యదర్శిగా, అంజుమ్ ఖాన్ ప్రచార మరియు ప్రచురణ కార్యదర్శిగా, ప్రభు రాజ్‌కుమార్ (బ్లెస్సింగ్) ఆయోజక కార్యదర్శిగా, అడ్వకేట్ రాజేశ్వర్ ఆయోజక కార్యదర్శిగా, రోజిలీన్ కార్యాలయ కార్యదర్శిగా, సావరం ప్రవీణ్ మరియు గంధం విజయలు కార్యనిర్వాహక సభ్యులుగా కొత్తగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండలి ప్రతినిధులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణ, అవగాహన, సమానత్వం కోసం పనిచేయడం తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ప్రతి రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘనలను అరికట్టేందుకు కఠిన చర్యలు చేపడతామని వారు స్పష్టం చేశారు. కొత్త కమిటీ నియామకంతో ఐహెచ్ఆర్‌సీ కార్యకలాపాలు మరింత ఉత్సాహవంతంగా, ప్రజల సమస్యలకు సమీపంగా ఉండేలా కొనసాగుతాయని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. కొత్త బాధ్యతలు స్వీకరించిన సభ్యులు ఈ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

## పులిమామిడి సర్పంచ్ ఉప సర్పంచ్‌కి ఘన సన్మానం



**మహేశ్వరం ఫిబ్రవరి 27, (నగరనిజం) :** ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా సర్పంచులు పనిచేయాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కందుకూరు మండల పరిధిలోని పులుమామిడి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎంబడి రమేష్ ఉపసర్పంచ్ ఫాపగల రాములు ను చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. అధికార పార్టీని కాదని బిజెపి అభ్యర్థులను గెలిపించినందుకు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని ఆయన సూచించారు.

## పూర్తి రికార్డులు సమర్పించండి... చర్యలు చేపడతాం

- **రాష్ట్ర ఎన్నికల కమీషన్ ను ఆదేశించిన హైకోర్టు**
- **ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై తుది విచారణ మంగళవారానికి వాయిదా**



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 27 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా జరిగిన పూర్తి రికార్డులు, లైవ్ టెలికాస్ట్ వీడియో రికార్డింగులను సమర్పించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ను హైకోర్టు ఆదేశించింది. చైర్మన్ గా ఎన్నికైన తన నియామకాన్ని ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ టేకుల సుదర్శన్ రెడ్డి దాఖలు చేసిన పిటీషన్‌ను శుక్రవారం విచారించిన హైకోర్టు ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. పిటిషన్ ను విచారించిన జస్టిస్ ఎన్ వి శ్రవణ్ కుమార్ ఈమేరకు ఆదేశాలు వెలువరించారు. సుదర్శన్ రెడ్డి తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది సి.రఘు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తయ్యిందని, 15 మంది సభ్యుల మద్దతుతో సుదర్శన్ రెడ్డి చైర్మన్ గా ఎన్నికయ్యారని కోర్టుకు వివరించారు. వైస్ చైర్మన్ ఎన్నిక ప్రారంబిస్తుండగా హైకోర్టు స్టే ఇచ్చిందని చెప్పి ఫలితం ప్రకటించకుండా నిలిపివేశారని ఆయన తెలిపారు. సుదర్శన్ రెడ్డి ఏకగ్రీవంగా చైర్మన్ పదవికి ఎన్నికయ్యారని, కాలయాపన చేయడం కోసం సభ్యులచే చేతులెత్తించి, సంతకాలు చేయించి తదుపరి కోర్టు స్టే వచ్చిందని ప్రకటించారని ఆయన కోర్టుకు వివరించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జరిగిన చైర్మన్ ఎన్నికను ప్రకటించి వెంటనే వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని ఆయన కోర్టుకు విన్నవించారు. వాదనలు విన్న న్యాయమూర్తి చైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తి రికార్డులు, వీడియో క్లిప్పింగులు కోర్టుకు సమర్పించాలని ఎన్నికల కమిషన్ ను ఆదేశించారు. తుది విచారణను మంగళవారానికి వాయిదా వేశారు.

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ఘన సన్మానం



**వలిగొండ, ఫిబ్రవరి 27 ( నగరనిజం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని ఈ రోజు గ్రామ సర్పంచ్ శ్రీ ఏర్పుల వెంకటేశం గారు, ఉప సర్పంచ్ అంబటి సాయికుమార్ గారు సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు వారిని ఘనంగా సన్మానించారు. అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్న మౌలిక వసతులు, చిన్నారులకు అందుతున్న పోషకాహారం, ప్రాథమిక విద్యా కార్యక్రమాల అమలు తీరును సర్పంచ్, ఉప సర్పంచ్‌లు పరిశీలించారు. కేంద్రంలో నమోదైన పిల్లల సంఖ్య, వారికి అందుతున్న సేవలు, పోషకాహార పంపిణీ విధానం గురించి అంగన్వాడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్ర అభివృద్ధికి, చిన్నారుల పోషణ, విద్యా కార్యక్రమాల అమలు మరియు మౌలిక వసతుల కల్పనలో సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంగన్వాడి సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏర్పుల వెంకటేశం మాట్లాడుతూ, గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని మరింత అభివృద్ధి పరచేందుకు తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్యపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించేందుకు గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఉప సర్పంచ్ అంబటి సాయికుమార్ మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలు గ్రామీణ బాలల భవిష్యత్తుకు పునాది వంటివని పేర్కొన్నారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టండి





- **చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి**
- **ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**
- **నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందాల శ్రీరాములు యాదవ్**

**మహేశ్వరం ఫిబ్రవరి 27 (నగరనిజం) :** అధికార పార్టీని పక్కనపెట్టి బిజెపి అభ్యర్థులను గెలిపించినందుకు గెలిచిన అభ్యర్థులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని చేవెళ్ల పార్లమెంట్ నెంబర్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల బిజెపి అధ్యక్షుడు నిమ్మ అంజి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొప్పు బాషా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు , రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి హాజరయ్యారు. ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్ లను, ఉప సర్పంచ్ లను, వార్డు మెంబర్లను వారు ఘనంగా సన్మానించారు. అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి జన్మదిన పురస్కరించుకొని మండలంలోని వివిధ పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు జే.కే.యం.ఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రోత్సాహక చెక్కులను అందించారు. అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కందుకూరు మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీని కాదని మండల ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి అపూర్వ విజయాన్ని అందించి 12 సర్పంచ్ లను గెలిపించుకున్నారని. వాళ్ల నమ్మకాన్ని అదేవిధంగా కొనసాగించేలా గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పని చేయాలన్నారు. అభివృద్ధి కొరకు అన్ని విధాలుగా సహకరిస్తానని తెలిపారు. అందెల శ్రీరాములు మాట్లాడుతూ రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు సాద మల్లారెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్, అమరేందర్ రెడ్డి, పులిమామిడి సర్పంచ్ ఎంబడి రమేష్ ఉపసర్పంచ్ పాపగల రాములు, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్‌లో హుబ్లీ ట్రైన్ నిలుపుదల సంతోషకరం

- **ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**
- **ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**నగరనిజం తాండూర్ ప్రతినిధి, ఫిబ్రవరి 27:::** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలంలో నవాంద్గీ రైల్వే స్టేషన్ లో హుబ్లీ ట్రైన్ నిలుపుదల కార్యక్రమంలో భాగంగా స్థానిక చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ రైలు బషీరాబాద్ మండలంలో నవాంద్గీ రైల్వే స్టేషన్ లో నిలిపివేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తెలుసుకెళ్ళీ ప్రత్యేకంగా ప్రయత్నాలుచేయడం జరిగింది. అలాగే ఈ విషయాన్ని







కేంద్ర స్థాయిలో ముందుకు తీసుకెళ్లిన స్థానిక ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి నా ప్రత్యేక కృతజ్ఞతలు...హుబ్లీ ట్రైన్ నిలుపుదలతో బషీరాబాద్ ప్రాంతం అభివృద్ధి దిశగా మరో ముందడుగు వేయానుందని చెప్పవచ్చు. తెలంగాణలోనే మారుమూల ప్రాంతంగా, కర్ణాటక సరిహద్దుకు ఆనుకుని ఉన్న బషీరాబాద్ మండల ప్రజలకు ఈ నిర్ణయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇక్కడి ప్రజలు ఎక్కువగా తమ కష్టంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ముఖ్యంగా బషీరాబాద్, పరిసర గ్రామాల ప్రజలు రాష్ట్ర రాజధాని హైదరబాద్ వెళ్లేందుకు అనేక ఇబ్బందులు ఉండేవని, ఇప్పుడు హుబ్లీ ట్రైన్ నిలుపుదలతో ప్రయాణికులకు సౌకర్యం పెరగడంతో పాటు సమయం, ఖర్చు కూడా ఆదా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వేంకటేష్ మహారాజ్, మర్కెట్ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ రాకేష్ మహారాజ్, సొసైటి మాజీ చైర్మన్ వెంకట్ రాం రెడ్డి, సొసైటి మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసద్, మాజీ మర్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, బాల్ రెడ్డి, పలు గ్రామల సర్పంచ్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# హైదరాబాద్ చేరుకున్న విజయ్ దేవరకొండ,రష్మిక



- **జైపూర్ లోని ఉదయపూర్ లో ప్రేమ వివాహంతో ఒక్కటైన విజయ్ దేవరకొండ, రష్మిక**
- **శంషాబాద్ విమానాశ్రయంలో విజయ్ దేవరకొండ, రష్మిక దంపతులను చూసేందుకు ఎగబడ్డ అభిమానులు**
- **అభిమానులను కంట్రోల్ చేయడానికి అవస్థలు పడ్డ పోలీసులు, జీఎంఆర్ రక్షా సిబ్బంది**





**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 27 (నగరనిజం ప్రతినిధి):** మూడుముళ్ల బంధంతో ఒక్కటైన సినీ నటుడు విజయ్ దేవరకొండ, రష్మిక దంపతులు రాజస్థాన్ నుండి హైదరాబాద్ చేరుకున్నారు. హైదరాబాద్ చేరుకున్న అభిమాన నటులు విజయ్ దేవరకొండ రష్మిక దంపతులను చూసేందుకు శంషాబాద్ విమానాశ్రయంలో అభిమానులు ఎగబడ్డారు. దీంతో అభిమానులను కంట్రోల్ చేయడానికి ఇటు పోలీసులు, అటు జీఎంఆర్ రక్షా సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గీత గోవిందం సినిమాలో మెరిసి స్నేహితులుగా దగ్గరైన సినీ నటుడు విజయ్ దేవరకొండ, రష్మిక ఆ తర్వాత ప్రేమికులుగా మారిపోయారు. ఈ నేపథ్యంలో గత కొంతకాలంలో ప్రేమాయణం సాగిస్తూ వచ్చిన రౌడీ బాయ్, రష్మిక.... గురువారం నాడు రాజస్థాన్ లోని ఉదయపూర్ లో ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో మూడుముళ్ల బంధంతో ఒక్కటైన విజయ్ దేవరకొండ, రష్మిక దంపతులు శుక్రవారం సాయంత్రం రాజస్థాన్ నుండి హైదరాబాద్ చేరుకున్నారు. దీంతో శంషాబాద్ విమానాశ్రయంలో అభిమాన నటులను చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. మూడుముళ్ల బంధంతో ఒక్కటైన రౌడీ బాయ్ జంటను తమ మొబైల్ ఫోన్లలో బంధించేందుకు పోటీ పడ్డారు. దీంతో అభిమానులను కంట్రోల్ చేయడానికి సీఐఎస్ఎఫ్, విమానాశ్రయం ఔట్ పోస్ట్ పోలీసులతో పాటు జీఎంఆర్ రక్షా సిబ్బంది, వ్యక్తిగత సహాయక సిబ్బంది (బౌన్సర్లు) తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE